క్లుప్తంగా

ఘటనపై లోతుగా దర్యాప్తు చేపట్టాలి

- ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి డిమాండ్



ఉరవకొండ: మేమంతా సిద్ధం బస్సుయాత్రలో భాగంగా విజయవాడలో యాత్ర సాగుతున్న సమయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాళ్లతో దాడి చేయడం పిరికిపంద చర్య అని, దాడిపై లోతైన దర్యాప్తు చేయాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. ఆదివారం తన స్వగ్రామం కొనకొండ్లలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేవలం ఓటమి భయంతో సీఎం వైఎస్ జగన్‌పై దాడులకు తెగబడుతున్నారన్నారు. సీఎంకు ప్రజల్లో వస్తున్న విశేష ఆదరణ జీర్ణించుకోలేక కుట్రలు పన్ని దాడులు చేస్తున్నారన్నారు. దాడిపై పోలీసు ఉన్నతాధికారులు లోతుగా దర్యాప్తు చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

గ్రామాల్లో ఇంటింటా ప్రచారం



మల్లాపురంలో ప్రచారం చేస్తున్న దృశ్యం

రాయదుర్గం రూరల్: మండలంలోని మెచ్చిరి, మల్లాపురం, మల్లాపురం తండా గ్రామాల్లో మెట్టు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి, జడ్పీటీసీ మల్లికార్జున, సర్పంచ్ లు ఊలెమ్మ, కాపు వెంకటమ్మ, నాయకులు రేకులకుంట శివారెడ్డి, బోర్ వెల్ నాగిరెడ్డి, ఆర్టీ కాంతారెడ్డి, వద్రహొన్నూరు భీమన్న, మెచ్చిరి చంద్ర, మహేష్ , అంజనేయులు, నాగరాజు, మల్లాపురం చంద్రశేఖర్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, వెంకటరెడ్డి, గోపాల్ రెడ్డి, ధర్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కొంతానపల్లి తిప్పారెడ్డి, కెంచానపల్లి మురహరి, కొండాపురం రామన్న, రాయంపల్లి రామాంజనేయులు, మఠం నగేష్ , మలకాపురం గోపాల్ పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని ఆర్.కొత్తపల్లి, రంగసముద్రం గ్రామాల్లో ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి, ఎంపీపీ భవాని, వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, రాయదుర్గం జెడ్పీటీసీ మల్లికార్జున, ఎంపీటీసీ ,గోవింద, సర్పంచులు ఉమేష్‌రెడ్డి, రమేష్ నాయకులు కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, ఆర్టీ లక్ష్మీ కాంతారెడ్డి, తాళ్లకెర వీరభద్రారెడ్డి ,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవింద, హరినాథరెడ్డి, దయానందరెడ్డి, ఈశ్వరరెడ్డి, టీ.శివకుమార్, రాజమోహన్ రెడ్డి, గోవింద, పరమేశ్వరరెడ్డి, మంజునాథరెడ్డి, హరీష్, సుధాకర్‌రెడ్డి, దాసప్ప, బేలోడు రామాంజినేయులు, కెెఎం.రాజు, ఈరన్న, సిద్దప్ప, బాగన్న తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గానికి చేరిన ఈవీఎంలు



ఈవీఎంలను పరిశీలిస్తున్న ఆర్‌డిఓ రాణీసుష్మిత, డీఎస్పీ శ్రీనివాసులు

కళ్యాణదుర్గం రూరల్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గ ఈవీఎంలు కళ్యాణదుర్గంలోని ఏసీజీఎం డిగ్రీ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌లో ఈవీఎంలను భద్రపరిచారు. ఆర్డీఓ రాణీసుష్మిత, డీఎస్పీ శ్రీనివాసులు డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు చేరుకొని సీసీటీవీ పనితీరును పర్యవేక్షించారు.

ఉత్తరాది మఠానికి రూ.40 లక్షల విరాళం

రాయదుర్గం రూరల్: పట్టణంలోని కోట ఏరియాలో ఉన్న ఉత్తరాది మఠం అభివృద్ధికి గ్రామదట్ల కరణం మారుతీశ్వర్ రావు కుమారులు భీమసేనరావు, హనుమేష్ రావు, రమేష్ రావు ఆదివారం రూ.30 లక్షల విరాళాన్ని పీఠాధిపతి సత్యాత్మ తీర్థుల స్వామికి అందజేశారు. మిగిలిన రూ.10 లక్షలు మఠం పునర్నిర్మాణం అనంతరం జరిగే వేంకటేశ్వర స్వామి, ఆంజనేయస్వామి విగ్రహాల పునఃప్రతిష్ఠకు అందించనున్నట్లు తెలిపారు.

జగన్ మళ్లీ సీఎం కావాలని పూజలు



అయ్యగార్లపల్లి నరసింహస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

శెట్టూరు: రాష్ట్రానికి మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని, ఎమ్మెల్యేగా తలారి రంగయ్య గెలుపొందాలని అయ్యగార్లపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం పూజలు చేశారు. ఆదివారం కళ్యాణదుర్గంలో జరగనున్న యాదవుల సమావేశానికి బయలు దేరిన అయ్యగార్లపల్లి, కనుకూరు, ములకలేడు, ముచ్చర్లపల్లి, తిప్పనపల్లి, పురుగుపాళ్యం గ్రామాలకు చెందిన యాదవులు లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూ జలు చేశారు. జెడ్పీటీసీ మంజునాథ ఆధ్వర్యంలో వందలాది మంది ఆత్మీయ సమావేశానికి వెళ్లారు.

సీఎం జగన్‌పై హత్యాయత్నం హేయమైన చర్య



వజ్రకరూరులో రహదారిపై బైఠాయించి, నిరసన తెలియజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



కూడేరులో జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలియజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కళ్యాణదుర్గం: విజయవాడలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం హేయమైన చర్య అని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌పై రాళ్ల దాడి చేయడం నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. సీఎంపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి ఆధ్వర్యంలో టీ సర్కిల్‌లో నాయకులతో కలిసి నిరసన తెలియజేశారు. పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, మార్కెట్ యార్డు చైర్మన్ తిమ్మరాజమ్మ, వైస్ చైర్మన్ జయంఫణి, ఎంపీపీ మారుతమ్మ, కౌన్సిలర్లు లక్ష్మన్న, రాము, అర్చన, సీనియర్ నాయకులు సుధీర్, నరేంద్రరెడ్డి, తిరుమల వెంకటేశు లు, దొడగట్ట కిష్టప్ప, రామచంద్ర, రామాంజినేయులు, లాయర్ హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: సీఎం వైఎస్ జగన్‌కు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఓర్వలేకనే హత్యాయత్నం చేశారని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. జెడ్పీటీసీ మంజునాథ, మాజీ తాజ కన్వీనర్లు సోమనాథ రెడ్డి, శివన్న యాదవ్, తిమ్మరాజు, నాయకులు రామకృష్ణ, తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, బొమ్మణ్ణి రమేష్, హరినాథ రెడ్డి, ముత్యాలు, చెవుల కిష్టప్ప, వీరాంజినేయులు, మహాబలి, టైలర్ వన్నూరుస్వామి, మిద్దె సుధాకర్, రాజశేఖర్ రెడ్డి, రఘువేంద్ర, గోపాల్ రెడ్డి, గురు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాధరణ చూసి ఓర్వలేకే జగన్‌పై రాళ్లదాడి

రాయదుర్గం: 'మేమంతా సిద్ధం' బస్సుయాత్రకు ప్రజల్లో వస్తున్న విశేష ఆదరణ చూసి ఓర్వలేకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై పచ్చమూకలు రాళ్లతో హత్యాయత్నానికి తెగబడ్డాయని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. సీఎం జగన్‌పై దాడికి నిరసనగా ఆదివారం పట్టణంలోని అంబేడ్కర్ నగర్ నుంచి వినాయక సర్కిల్ వరకు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ చైర్మన్ వలీ బాషా, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, నాయకుడు పొరాళ్ల శివ, పట్టణ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్యనాయకులు, జగన్ అభిమానులతో కలిసి ర్యాలీ చేశారు. అనంతరం ఆయన గౌని ఉపేంద్రారెడ్డి, చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప కలిసి విలేకరులతో మాట్లాడారు.

కాలవ వ్యాఖ్యలపై మండిపాటు..: కట్టుదిట్టమైన భద్రతా వలయంలో ఉండే సీఎంపై దాడి జరిగిందా..? లేక సానుభూతి కోసం డ్రామా ఆడుతున్నారా..? అంటూ టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు చేసిన వ్యాఖ్యలపై మెట్టు గోవిందరెడ్డి మండిపడ్డారు. మానవత్వం లేని ఈ మూర్ఖులకు ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, గౌని లావణ్య, శ్రీలక్ష్మి, డిష్ గోవిందు, అజయ్, పక్రుద్దీన్, వన్నూరప్ప, ప్రతాప్, షబ్బీర్, నాయకులు రఘురాం, వాల్మీకి వంశీ, బషీర్, కొలిమి అజ్జప్ప, గుమ్మఘట్ట కేఎం రాజు పాల్గొన్నారు.

అగంతులను వెంటనే అరెస్ట్ చేయాలి

వజ్రకరూరు: సీఎం వైఎస్ జగన్‌పై హత్యాయత్నం పిరికిపందల చర్య అని, అగంతకులను వెంటనే అరెస్ట్ చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఆదివారం వజ్రకరూరులో మండల నిరసన తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం కార్యదర్శి వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి , బీసీ సెల్ జికార్యదర్శి డిష్ సురేష్, ఎంపీపీ రమావత్‌దేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, సర్పంచులు మోనాలిసా, మల్లెల జగదీష్, శివాజీనాయక్, లక్ష్మయ్య, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, నల్లబోతులరాజు, గోవర్దన్, రాకెట్లబాబు, రవికాంతరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ భరత్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి మధుసూదన్, సీనియర్ నాయకులు మాబుసాబ్, రామాంజనేయులు, ప్రభుదాస్, నారాయణ పాల్గొన్నారు.

ఉరవకొండ: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ బెస్త రమణ, ఎంపీపీ నరసింహులు, ఏసీ ఎర్రిస్వామి, తిప్పయ్య, బసవరాజు, కొడిగి గోవిందు, పీఏసీఎస్ చైర్మన్ వడ్ల షేక్షావలిల ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు.

బెళుగుప్ప: గుండ్లపల్లి అంబేడ్కర్ కూడలివద్ద పార్టీ నాయకులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, మండల అధ్యక్షులు మచ్చన్న, నాయకులు త్రిలోక్‌రెడ్డి, బెళుగుప్ప.శివలింగప్ప, శ్రీనివాసులు, శ్రీనివాస్, రామిరెడ్డి, రమేష్, పురుషోత్తం, మారుతిరెడ్డి, ముత్యాలరెడ్డి, కేశవరెడ్డి, గోవిందరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, తిప్పేస్వామి, కరుణాకర్, వెంకటరెడ్డి, పురుషోత్తంరాజు, ధనుంజయ, పాతన్న, శ్రీనివాస్‌నాయక్, గురుమూర్తిరెడ్డి, కమలానాయక్, అనిల్ పాల్గొన్నారు.

విడపనకల్లు: విడపనకల్లు, పాల్తేరులో సీఎం జగన్‌పై హత్యాయత్నాన్ని ఖండిస్తూ స్థానిక బస్టాండ్ నుంచి 42వ జాతీయ రహదారి నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నాయకులు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు భరత్‌రెడ్డి, కరణం భీంరెడ్డి,సుంకన్న శ్రీరాములు, దేశాయ్ సిద్దార్థ, కురుబ గిరిబాబు, రఘురాం, డిష్ వెంకటేశులు, బోయ నాగరాజు, రియాజ్, బెస్త ఎర్రి స్వామి,రామాంజినేయులు, ఓబుళప్ప, నాగరా జు, ఉలిగన్న, యువరాజు, నాగరాజు, మహేశ్, తిప్పయ్య, జగన్, జిలాన్, సునీల్ పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : సీఎం వైఎస్ జగన్‌కు ప్రజల్లో వస్తున్న స్పందన చూసి , ఓర్వలేక హత్యాయత్నానికి పాల్పడుతున్నారని ఎంపీపీ కంబం చంద్రశేఖర్‌రెడ్డి , మండల కన్వీనర్ బసవరాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. రైతు సంఘం మండల అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, మైనార్టీ సంఘం నాయకులు నజీర్, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి , జిన్నా మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



విడపనకల్లులో నిరసన తెలుపుతున్న నాయకులు



బెళుగుప్పలో నిరసన తెలియజేస్తున్న నాయకులు



నిరసన తెలియజేస్తున్న మెట్టు, నాయకులు

ఓటమి భయంతోనే సీఎం జగన్‌పై హత్యాయత్నం

కూడేరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఓటమిపాలవుతామేమోనని హత్యాయత్నానికి పాల్పడ్డారని ఎంపీపీ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి అన్నారు. సీఎంపై దాడికి నిరసనగా ఆదివారం అనంతపురం–బళ్లారి ప్రధాన రహదారిపై నల్లబ్యాడ్జిలతో ర్యాలీ చేశరాఉ. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు సర్దార్ వలి, ఎంపీటీసీ సభ్యుడు రమేష్, పార్టీ నేతలు విజయ భాస్కర్ రెడ్డి, శివరావు, రామాంజనేయులు, రామదుర్గం క్రిష్టప్ప, శంకర్ రెడ్డి, కొండా, శంకర్‌నాయక్, ఈశ్వరయ్య, శివ, వెంకటేశులు, సాధిక్, కిష్ట పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య



ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో పార్టీలోకి చేరిన తూముకుంట గ్రామస్తులు

కళ్యాణదుర్గం: టీడీపీ, కాంగ్రెస్, సీపీఐ నుంచి పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కుందుర్పి మండలం తూముకుంటకు చెందిన సీపీఐ, కాంగ్రెస్ పార్టీల నుంచి సుమారు 22 కుటుంబాలు, శెట్టూరు మండలం అడవి గొల్లపల్లి గ్రామం నుంచి 8 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. కుందుర్పి మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, సర్పంచు రామ్మూర్తి, సీనియర్ నాయకుడు సుదర్శన్‌రెడ్డి, తూముకుంట ఎంపీటీసీ బసవరాజు, నాయకులు బీకే గంగాధర, తిమ్మరాజు, దేవరాజు, రామాంజి, రాము, తిప్పేస్వామి, అడవి గొల్లపల్లి నాయకులు పాల్గొన్నారు.

22 కుటుంబాలు చేరిక

కుందుర్పి: మండలంలోని తూముకుంట గ్రామానికి చెందిన 22 కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైఎస్సార్‌సీపీ నాయకులు గోపాల్ , సంపత్, వరమూర్తి, గంగాధర, రాయుడు, కళ్యాప కుమార్ , బీకే రాయుడు, అంజనప్ప, మల్లి, రవి, నాగేంద్ర, నాగరాజు, హనుమంతు రాయుడు , చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: జగనన్న చేసిన సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షతులై కుందిర్పి మండలం నుంచి 14 కుటుంబాలు, కంబదూరు మండలం అండేపల్లి నుంచి 5 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీ నేత ఉమా సమక్షంలో వారు పార్టీలో చేరారు.

కళ్యాణదుర్గం రూరల్: శెట్టూరు మండలంలోని లక్ష్మంపల్లికి చెందిన 14 టీడీపీ కుటుంబాలు పార్టీ నేత ఉమా మహేశ్వరనాయుడు సమక్షంలో ఆదివారం వైఎస్సార్ సీపీలోకి చేరాయి.

హొసగుడ్డంలో టీడీపీకి భారీ షాక్



పార్టీలో చేరిన వారితో కరచాలనం చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం(డి హీరేహాళ్): డి హీరేహాళ్ మండలంలోని హొసగుడ్డంలో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో వంద కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. టీడీపీకి చెందిన కల్లుమనె అర్జున్, కరెన్నగారి చిదనంద, కే గాదిలింగప్ప, వట్టే బసప్పగారి రాజు, డీ బసప్ప, కల్లుమనే మల్లికార్జున, తిక్క బసప్పగారి హిరాళప్ప, చిక్కమ్మగారి బసప్ప, కల్లుమనే బసప్ప, చిక్కన్నయ్య, గురుమూర్తి, కరి బసవరాజు, ఈశ్వరప్ప, కోరి నాగేంద్ర, వసకోటే తిప్పేస్వామి, కుభేర, బజ్జన్నగారి శంకర, హనకనహాళ్ నాగరాజు, కల్లుమనే చంద్ర, బడ గోపాల్, ఉంతకల్లు గాదిలింగ, రాజు, మాదెప్ప తో పాటు వారి అనుచరులు వంద కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, సోములాపురం సర్పంచ్ సుదర్శనరెడ్డి, తొండె వెంకటేశులు, స్థానిక హొసగుడ్డం, నాయకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దాం



రాయదుర్గంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మెట్టు గోవిందరెడ్డి



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య



కూడేరు: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్ నేతలు

కళ్యాణదుర్గం: అంబేడ్కర్ ఆశయాలను కొనసాద్దామని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య అన్నారు. ఆదివారం స్థానిక అనంతపురం రోడ్డులో బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. దొడగట్టలో మాదినేని ఉమా మహేశ్వర నాయుడు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, మార్కెట్ యార్డు చైర్ పర్సన్ తిమ్మరాజమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, ఎంపీపీ మారుతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

దార్శనికుడు బీఆర్ అంబేడ్కర్

రాయదుర్గం: అణగారిన వర్గాలు సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారత సాధించేలా తపించిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేడ్కర్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహానికి వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ చైర్మన్ వలీబాష, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, కౌన్సిలర్ వన్నూరప్ప నివాళులర్పించారు.

కంబదూరు: అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దామని వైఎస్సార్‌సీపీ నేతలు మాదినేని ఉమా మహేశ్వరనాయుడు,తిప్పేస్వామి అన్నారు. అంబేడ్కర్ జయంతిని కంబదూరు, అండేపల్లి గ్రామాల్లో ఆదివారం నిర్వహించారు. జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి విల్సన్, నాయకులు సాకే తిమ్మప్ప,మల్లేష్ పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ఏపీఎన్జీవో భవనంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఏఐవైఎఫ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొట్రేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టి.వీరాపురం గ్రామంలో సర్పంచ్ ఓబుళమ్మ ఆధ్వర్యంలో ఆదివారం అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి.నారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండల వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్, దళిత సంఘాలు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

ఉరవకొండ: మండల వ్యాప్తంగా అంబేడ్కర్ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక క్లాక్‌టవర్ టవర్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘం అధ్వర్యంలో నివాళులర్పించారు. ఉద్యోగ సంఘం అధ్యక్షులు మీనుగ భాస్కర్, కార్యదర్శి సాకే భాస్కర్, ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల విద్యాశాఖ అధికారులు , దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

శెట్టూరు మండల వ్యాప్తంగా బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సోమనాథ రెడ్డి, రామకృష్ణ, ఎమ్మెస్ రాయుడు, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండల వ్యాప్తంగా బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. పాత ఎమ్మార్వో ఆఫీస్ వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు వేడుకలు నిర్వహించారు. జెడ్పీటీసీ ప్రభావతి , ఎంపీపీ కంభం చంద్రశేకర్ రెడ్డి , మండల కన్వీనర్ బసవరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

కూడేరు: దళిత సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీ ఎస్ నాయకులు పెద్దన్న, సిద్దప్ప ఈశ్వరయ్య పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండల వ్యాప్తంగా బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మచ్చన్న ఆధ్వర్యంలో గుండ్లపల్లిలో వేడుకలు నిర్వహించారు. తగ్గుపర్తిలోనూ వేడుకలు నిర్వహించారు. పార్టీ రాష్ట్ర నాయకులు త్రిలోక్‌రెడ్డి, సహకార సంఘ అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: మండలంలోని కె.కొత్తపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. నాయకులు ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, టీ.కేశవరెడ్డి, ఆలేరి లక్ష్మీకాంతరెడ్డి, మారెన్న, గోపాల్, రామ్మోహన్‌రెడ్డి, నాగరాజు, రాజేష్, కె.రామాంజనేయులు, శివయ్య పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉలికేరి నాగార్జున ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ చేశారు.

వజ్రకరూరు: మండల వ్యాప్తంగా బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రూపానాయక్ తండాలోనూ, సీపీఎం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ రమావత్‌దేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, సుశీలమ్మ, మోనాలిసా, మల్లెల జగదీష్, శివాజీనాయక్, లక్ష్మయ్య, ఉస్మాన్, నల్లబోతులరాజు, రామాంజనేయులు, రాకెట్ల బాబు , రవికాంతరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి , ఫిరోజ్ బాను, గోవర్దన్, సామా నాయక్, మధుసూదన్ పాల్గొన్నారు.

భారీ బైక్ ర్యాలీ



యాదవుల ఆత్మీయ సమావేశానికి భారీగా బైకుల్లో వెళ్తున్న యువత

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన యాదవుల సమావేశానికి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని ఒంటిమిద్ది గ్రామం నుంచి యువత 100 బైక్‌ల్లో ర్యాలీగా, ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు.

అగ్ని ప్రమాదం జరిగితే 101కి సమాచారం ఇవ్వండి



పోస్టర్లు విడుదల చేస్తున్న అగ్నిమాపక అధికారులు

కళ్యాణదుర్గం రూరల్: అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వాలని ఫైర్ స్టేషన్ అధికారి వసంత్ కుమార్ తెలియజేశారు. ఆదివారం స్థానిక ఫైర్ స్టేషన్‌లో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్నిమాపక పోస్టర్లను ఆవిష్కరించారు.

అపూర్వ సమ్మేళనం



వజ్రకరూరు పాఠశాలలో కలిసిన పూర్వ విద్యార్థులు

వజ్రకరూరు: స్థానిక కేవీ జెడ్పీహెచ్ఎస్‌లో 1978 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. గురువులు హను మంతప్ప, కాడప్ప, నాగరాజు, అక్కులప్ప సన్మానించారు. మహబూబ్‌దౌలా, షౌకత్‌అలి, లక్ష్మీనారాయణ, మనోహర్, చక్రపాణి ఆధ్వర్యంలో సమ్మేళనం ఏర్పాటు చేశారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

గుమ్మఘట్ట: మండలంలోని గొల్లపల్లి చెక్‌పోస్టు వద్ద కలుగోడుకు చెందిన సుదర్శన వద్ద నుంచి 48 కర్ణాటక మద్యం ప్యాకెట్లు, కలుగోడు వద్ద అమరేశ్ వద్ద నుంచి 96 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

నాటు సారా స్థావరంపై దాడులు

కంబదూరు: మండలంలోని గుద్దెళ్ల గ్రామ శివారులో ఉన్న నాటు సారా స్థావరంపై కంబదూరు పోలీసులు దాడులు చేశారు. ఆదివారం ఎస్ఐ ఆంజనేయులు తన సిబ్బందితో కలిసి నాటు సారా తయారీ స్థావరంపై దాడి చేసి, 500 లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసం చేశారు. ఒకరిని అరెస్ట్ చేసి, అతని నుంచి 28 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు.

శ్రీరామ నవమికి రామాలయాల ముస్తాబు

కూడేరు: కూడేరులోని కోదండ రామస్వామి ఆలయాన్ని, కరుట్లపల్లి, ముద్దలాపురంలోని రామాలయాలను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆదివారం ముస్తాబు చేశారు. కూడేరులోని కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామి నవమిని పురస్కరించుకొని 17న ఉదయం 9:30 గంటలకు సీతారాముల కల్యాణం ఉంటుందన్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

నేటి నుంచి శ్రీరామ ఉత్సవాలు

కుందుర్పి: మండలంలోని నాగేపల్లి, వెంకటంపల్లి గ్రామాల్లో సోమవారం నుంచి బుధవారం వరకు శ్రీరామ నవమి ఉత్సవాలు జరగనున్నట్లు గ్రామాల కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. సోమవారం గ్రామోత్సవం, మంగళవారం అగ్నిహోమం, రాత్రికి గ్రామాల్లో రథోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాగేపల్లిలో ఇటీవల రూ.20 లక్షలతో ఆలయాన్ని నిర్మించారు.

దశభుజ మహా గణపతికి విశేష పూజలు



రాయదుర్గంటౌన్: పట్టణంలోని ఆత్మకూరు వీధిలో వెలసిన దశభుజ మహాగణపతికి విశేష పూజలు జరిగాయి. ప్రతి ఆదివారం స్వామి వారికి అభిషేకం , పూజలు నిర్వహిస్తారు. స్వామి వారి దర్శనం కోసం స్థానిక భక్తులే కాక కర్ణాటక నుంచి కూడా అధిక సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు.